మీ గళం.. మా కలం..!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం

Ph: 9912580066


రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :89 ఎడిటర్: గొడిశాల సోమయ్య సోమవారం 26-08-2024 పేజీలు :4 వెల : 2రూ

## 'హైడ్రా'పై వెనక్కి తగ్గబోం:



నమస్తే హైదరాబాద్ : గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. చెరువల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేస్తోంది. దీంతో ఏ వైపు నుంచి బుల్డోజర్లు దూసుకొస్తాయో తెలియక కొందరు అక్రమ నిర్మాణదారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. స్థానిక అధికారులకు సైతం సమాచారం ఇవ్వకుండా హైడ్రా అధికారులు అక్రమ కట్టడాలపై విరుచుకుపడుతున్నారు. భారీ బందోబస్తు, పకడ్బందీగా హైడ్రా అధికారులు కూల్చివేతల పని కానిచ్చేస్తున్నారు. శనివారం (ఆగస్టు 24) నగరంలోని పలు ప్రాంతాల్లో అక్రమ కట్టడాలను అధికారులు కూల్చేశారు. మాదాపూర్ హీరో నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను హైడ్రా అధికారులు పడగొట్టారు. అయితే ప్రభుత్వం హైడ్రా పేరుతో డ్రామాలు చేస్తోందని.. కక్షపూరితంగా వ్యవహరిస్తోందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. అన్ని కట్టడాలు కూల్చేయాలని సవాల్ విసురింది. ఈనేపథ్యంలో హైడ్రా కూల్చివేతలపై తాజాగా సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. శ్రీ కృష్ణుడి భగవద్గీత బోధనానుసారం చెరువులను కాపాడుతున్నామని తెలిపారు. అధర్మం ఓడాలంటే యుద్ధం తప్పదన్న కృష్ణుడి మాటలు తనకు స్ఫూర్తి అని అన్నారు. హరేకృష్ణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అనంత శేష స్థాపన ఉత్సవంలో పాల్గొన్న ఆయన ఈ మేరకు ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. చెరువులను చెరబట్టిన వాళ్ల నుంచి వాటిని విముక్తి చేయాలనుకున్నామని అన్నారు. ఎంత ఒత్తిడి ఉన్నా ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా అక్రమ నిర్మాణాలు కూలగొడుతున్నట్లు చెప్పారు. చెరువులు ఆక్రమించిన వారి భరతం పడతామని.. ప్రకృతి సంపదను విధ్వంసం చేస్తే ప్రకృతి మన మీద కక్ష కడుతుందన్నారు. అక్రమ నిర్మాణాలు చేసిన వ్యక్తులు ప్రభుత్వాన్ని ప్రభావితం చేసే స్థాయిలో ఉండవచ్చునని అయినా తగ్గబోమని అన్నారు. ప్రభుత్వంలో ఉన్న వ్యక్తులు అక్రమ నిర్మాణాలు చేసినా కూల్చివేస్తామన్నారు. కొందరు శ్రీమంతులు తమ విలాసాల కోసం చెరువును ఆక్రమించి వాటిల్లో ఫామ్‌హౌస్‌లు నిర్మించారన్నారు. ఆయా ఫామ్‌హౌస్‌ల నుంచి వచ్చే డ్రైనేజీ నీటిని చెరువుల్లో కలుపుతున్నారు. చెరువులు మనకు జీవనాధారం, సంస్కృతి అని చెప్పారు. హైదరాబాద్‌ను రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు.

## తెలంగాణలో టీడీపీ కమిటీలన్నీ రద్దు




నమస్తే హైదరాబాద్ : తెలంగాణలో పార్టీ పటిష్టత, బలోపేతంపై టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దృష్టి పెట్టారు. ఇందుకోసం ప్రణాళికలు సిద్ధం చేశారు. పార్టీ బలోపేతానికి ఏ విధంగా ముందుకు సాగాలనే దానిపై నేతలకు దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం ఉన్న అడ్‌హక్ కమిటీలు రద్దు చేస్తున్నామని తెలిపారు. ఆన్‌లైన్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. రానున్న రోజుల్లో పార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని చంద్రబాబు సూచించారు. తెలంగాణలో పార్టీకి కొత్త జవసత్వాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పార్టీలో యువ రక్తాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించామన్నారు. పార్టీలో యువకులకు ప్రాధాన్యం ఇస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. టీటీడీపీ ముఖ్య నేతలతో చంద్రబాబు ఆదివారం సమావేశం అయ్యారు. ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో జరిగిన భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. తెలుగుదేశం తెలుగు ప్రజలందరి కోసం పని చేస్తుందని చంద్రబాబు తెలిపారు. పార్టీని, తనను గత 45 ఏళ్లుగా ప్రజలు ఆశీర్వదిస్తున్నారని తెలిపారు. అందుకు తగినట్లే పార్టీ నిరంతరం ప్రజలకు సేవ చేస్తోందని చెప్పారు. తనపై ఇప్పుడు రెండు బాధ్యతలు ఉన్నాయని చంద్రబాబు తెలిపారు. తెలంగాణలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు ఏపీలో ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత కూడా తనపైనే ఉందని గుర్తు చేశారు. ఇకపై తెలంగాణకు ప్రతి 15 రోజులకొకసారి వస్తానని చంద్రబాబు కార్యకర్తలకు చెప్పారు. అందరి కలిసి అభిప్రాయాలు తీసుకుంటానని.. అందరి నిర్ణయాల మేరకే పార్టీలో నిర్ణయాలుంటాయని చంద్రబాబు స్పష్టం చేశారు.

## గచ్చిబౌలిని స్పోర్ట్స్ విలేజ్‌గా తీర్చిదిద్దుతాం



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్: గచ్చిబౌలిని స్పోర్ట్స్ విలేజ్‌గా తీర్చిదిద్దుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. క్రీడలను ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కో అడుగు ముందుకు వేస్తోందని తెలిపారు. 2028 ఒలింపిక్స్‌లో తెలంగాణ అథ్లెట్లు ఎక్కువ పతకాలు సాధించేలా కృషి..వచ్చే విద్యా సంవత్సరం నుంచి యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభిస్తామని వెల్లడించారు. క్రీడా కార్యక్రమాలకే గచ్చిబౌలి స్పోర్ట్స్ విలేజ్‌ను వినియోగిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ యువతను క్రీడలవైపు మళ్లించేందుకు ప్రయత్నం చేస్తున్నామని ఉద్ఘాటించారు. ఈరోజు(ఆదివారం) కోకాపేట్‌లో హరే కృష్ణ హెరిటేజ్ టవర్ శంకుస్థాపనను సీఎం రేవంత్ చేశారు. ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీలు పట్నం మహేందర్ రెడ్డి, దామోదర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. క్రీడల్లో ఆదర్శంగా నిలబడాల్సిన హైదరాబాద్ బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆ స్థాయికి చేరుకోలేకపోయిందని ఆరోపించారు. క్రీడలకు పూర్వ వైభవం తీసుకొస్తామని ఈ వేదికగా మాట ఇస్తున్నానని అన్నారు. ఒలంపిక్స్ లక్ష్యంగా తెలంగాణలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని వచ్చే అకడమిక్ ఇయర్‌లో ప్రారంభించబోతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయి కోచ్‌లను తీసుకువచ్చి క్రీడలకు శిక్షణ అందిస్తామని వివరించారు. ఒలింపిక్స్‌ను హైదరాబాద్‌లో నిర్వహించేలా అంతర్జాతీయ ప్రమాణాలతో స్టేడియాలను తీర్చిదిద్దుతామని కేంద్ర మంత్రికి తెలిపామని అన్నారు. దేశంలోనే క్రీడలకు కేరాఫ్ అడ్రస్‌గా తెలంగాణను తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

## దూకుడు పెంచిన హైడ్రా..



నమస్తే హైదరాబాద్ : మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు చెందినదేనంటూ కాంగ్రెస్ పార్టీ పదేపదే చెబుతున్న జన్వాడలోని ఫామ్ హౌస్ కూల్చివేతకు హైడ్రా దూకుడు పెంచినట్టు తెలుస్తోంది. ఈ దిశగా దూకుడు పెంచినట్టుగా సమాచారం. ఎన్ కన్వెన్షన్ కూల్చివేత తర్వాత ప్రముఖుల అక్రమ నిర్మాణాలే టార్గెట్‌గా దూసుకుపోతున్న హైడ్రా.. 111 జీవో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన జన్వాడ ఫామ్ హౌస్‌పై ఫోకస్ చేసినట్టు తెలుస్తోంది. కూల్చివేతలకు రంగం సిద్ధమైనట్టు సమాచారం. మరోవైపు.. చెరువుల్లో అక్రమంగా నిర్మించిన మల్లారెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి నిర్మాణాలపై చర్యలకు కూడా సిద్ధమైనట్టు తెలుస్తోంది. మల్లారెడ్డి అక్రమ నిర్మాణాలపై హైడ్రాకు భారీగా ఫిర్యాదులు అందిన విషయం తెలిసిందే. కాగా వారం రోజుల వ్యవధిలో ఏకంగా 70కి పైగా అక్రమ నిర్మాణాలను హైడ్రా నేలమట్టం చేసింది. కాగా జన్వాడలోని ఫామ్ హౌస్ కేటీఆర్‌దేనంటూ కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నాయి. అయితే ఈ ఫామ్ హౌస్ తనది కాదని కేటీఆర్ ఇదివరకే చెప్పారు. ఇటీవలే మీడియాతో మాట్లాడిన ఆయన.. తనకు ఎలాంటి ఫామ్ హౌస్ లేదని, జన్వాడలో ఉన్న ఫామ్ హౌస్ తన స్నేహితుడిదని చెప్పిన విషయం తెలిసిందే. అయితే ఆ ఫామ్ హౌస్‌ను లీజుకు తీసుకున్నానని కేటీఆర్ చెప్పారు

## ఎవరినీ వదిలిపెట్టం..



నమస్తే హైదరాబాద్ : కోల్‌కతా వైద్యురాలిపై అత్యాచారం, హత్య, బద్లాపూర్‌లో చిన్నారిపై అత్యాచారంపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి.. నిందితులను కఠినంగా శిక్షించాలని ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు.. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై స్పందించిన ప్రధాని మోదీ.. అటువంటి నేరాలకు పాల్పడే వారిని ఎవరినీ

2లో

## తెలంగాణలో కౌన్‌బనేగా టీపీసీసీ చీఫ్..?



నమస్తే హైదరాబాద్ : గాంధీ భవన్ కొత్త బాస్ ఎవరు? బీసీ నేతకు ఛాన్స్ దక్కుతుందా? %ూజజ% కుర్చీపై ఏర్పడ్డ పీటముడి వీడినట్టేనా..? ఎన్నాళ్ల నుంచో తెలంగాణ కాంగ్రెస్‌ను వేధించిన ఈ ప్రశ్నలకు జవాబు దొరికేసింది. అధిష్టానంతో రాష్ట్ర కాంగ్రెస్ పెద్దల మంతనాలు కొలిక్కొచ్చేశాయి. నాలుగు క్యాబినెట్ బెర్తులు కూడా ఖరారయ్యాయి. అనౌన్స్‌మెంట్ దగ్గరే ఆలస్యమౌతోంది. కాంగ్రెస్‌లో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చీఫ్.. అంటే ఆమామాషీ కాదు. రమారమి చీఫ్ మినిస్టర్ కుర్చీతో సమానం. పార్టీలో అత్యంత ప్రాధాన్యం ఉన్న పీసీసీ కుర్చీ కోసం.. నాయకులంతా తహతహలాడతారు. లక్షలాదిమంది కార్యకర్తల్ని, వందలాది మంది నాయకుల్ని లీడ్ చేస్తూ.. ప్రత్యర్థి పార్టీల్ని కట్టడి చేసే అవకాశమున్న పీసీసీ పదవి.. ఇప్పుడు తెలంగాణలో ఖాళీగా ఉంది. రేవంత్‌రెడ్డి సీఎం కుర్చీనెక్కినప్పటినుంచి.. పీసీసీ కుర్చీ రీప్లేస్‌మెంట్ కోసం లోపల్లోపల కసరత్తు జరుగుతూనే ఉంది.

2లో

## హైడ్రాకు అసదుద్దీన్ సవాల్



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరఢా ఝుళిపిస్తుండటం రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే అక్రమ నిర్మాణాల కూల్చివేతల అంశం రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. శనివారం ఉదయం మాదాపూర్‌లో ఉన్న నాగార్జున ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను హైడ్రా అధికారులు కూల్చివేయడంతో ఈ అంశం మరింత చర్చకు దారి తీసింది. ఈ క్రమంలోనే హైదరాబాద్ నగరంలోని చెరువులు, కుంటలు, పార్కులు ఆక్రమించి నిర్మించిన కట్టడాలను కూల్చివేయడానికి వెనుకాడమని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు చెబుతున్నారు. అయితే ప్రతిపక్షాలు మాత్రం.. అధికార పార్టీ తీరుపై తీవ్రంగా మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ.. తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. హైదరాబాద్ నగరంలో హైడ్రా కూల్చివేతలు జరుగుతున్న నేపథ్యంలో హుస్సేన్ సాగర్ వద్ద నిర్మించిన ప్రభుత్వ కార్యాలయాలను ఏం చేయబోతున్నారని అసదుద్దీన్ ఓవైసీ ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన భవనాలను కూల్చి వేస్తున్న అధికారులు ఆ పరిధిలో నిర్మించిన గవర్నమెంట్ ఆఫీసులను కూడా కూల్చివేస్తారా అని నిలదీశారు. నెక్లెస్ రోడ్డు కూడా ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉంది అని.. మరి దాన్ని కూడా తవ్వేస్తారా అని అసదుద్దీన్ హైడ్రా అధికారులకు సూటి ప్రశ్న వేశారు. అదే సమయంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ కూడా నీటి కుంటలో నిర్మించిందేని..

2లో

# ఎవరినీ వదిలిపెట్టం..

వదిలిపెట్టబోమని హెచ్చరించారు. మహారాష్ట్రలోని జల్గావ్‌లో జరిగిన 'లఖపతి దీదీ' కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై మాట్లాడిన మోదీ.. నేరాలకు పాల్పడే వారిపై కఠినంగా శిక్షపడేలా చేస్తామని, కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టంచేశారు. ఇందుకోసం కఠిన చట్టాలను రూపొందించామని వెల్లడించారు. మహిళలపై అఘాయిత్యాలపై పాల్పడే వారిని వదిలిపెట్టవద్దని.. జవాబుదారీగా పనిచేయండి అంటూ ప్రధాని మోదీ అధికారులకు సూచించారు.మహిళలపై హింస క్షమించరాని పాపం.. దోషి ఎవరైనా వదిలిపెట్టకూడదు.. అతనికి ఏ విధంగా సహాయం చేసినా తప్పించుకోకూడదు.. ఇదే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలంటూ ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రభుత్వం వస్తుంది, పోతుంది.. కానీ ప్రజల ప్రాణాలకి రక్షణ కల్పించాలి.. స్త్రీ గౌరవాన్ని కాపాడాలంటూ సూచించారు. మహిళలను అణచివేసే వారిని కఠినంగా శిక్షించేందుకు తమ ప్రభుత్వం చట్టాన్ని కఠినతరం చేస్తోందని నరేంద్ర మోదీ అన్నారు. మహిళలపై అఘాయిత్యాలను అరికట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్న ప్రధాని మోదీ.. ముందుగా ఫిర్యాదులు వస్తున్నాయని, సకాలంలో ఎఫ్ఐఆర్ దాఖలు చేయడం లేదంటూ పేర్కొన్నారు. విచారణ ఆలస్యంగా ప్రారంభమవుతుందని.. దీంతో కేసు పక్కదోవ పడుతుందని తెలిపారు. ఇండియన్ జ్యుడీషియల్ కోడ్ నుండి ఈ ఇబ్బందులు తొలగించారని.. బాధిత మహిళలు పోలీసు స్టేషన్‌కు వెళ్లకూడదనుకుంటే, వారు ఈ-ఎఫ్ఐఆర్ దాఖలు చేయవచ్చంటూ పేర్కొన్నారు. ఈ-ఎఫ్ఐఆర్‌ను ఎవరూ తారుమారు చేయలేరని తెలిపారు. ఇది దర్యాప్తును వేగవంతం చేస్తుందని.. దోషులను శిక్షించడంలో దోహదపడుతుందని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

## తెలంగాణలో కౌన్‌బనేగా టీపీసీసీ చీఫ్..?

తాజాగా రేవంత్ అండ్ భట్టి ఢిల్లీ టూర్ నేపథ్యంలో పీసీసీ చీఫ్ ఎవరనే టాపిక్ వేడెక్కింది. ఇప్పటికే ఈ అంశంపై అనేకసార్లు ఢిల్లీలో కాంగ్రెస్ పెద్దలతో రేవంత్‌రెడ్డి చర్చలు జరిపారు. తాజాగా ఏఐసీసీ అగ్రనేతలతో మళ్లీ సమావేశమై.. దాదాపు గంట సేపు చర్చించారు. పీసీసీ లాంటి బాధ్యతాయుతమైన పదవికి మహేష్ కుమార్ గౌడ్ అయితేనే కరెక్ట్ అని%౹ా% అటు అధిష్టానం ఇటు సీనియర్లు భావిస్తున్నట్టు సమాచారం. మహేష్‌కుమార్ గౌడ్ బీసీ నేత కావడంతో%౹ా% ఆయన పేరును దాదాపుగా ఖరారు చేసినట్లు తెలుస్తోంది.పీసీసీ రేసుపై హస్తినలో జరిగిన సుదీర్ఘ మంతనాల్లో వేరువేరు సామాజిక వర్గాలనుంచి ఐదారు పేర్లు గట్టిగా వినిపించాయి. వీళ్లందరిపై రేవంత్, భట్టి, ఉత్తమ్ నుంచి విడివిడిగా అభిప్రాయాలు తీసుకుంది అధిష్టానం. బీసీ కోటా విషయంలో మహేష్‌కుమార్‌గౌడ్, మధుయాష్కీ గౌడ్ మధ్యనే గట్టి పోటీ నెలకొంది. కానీ.. ఎక్కువమంది మహేష్‌వైపే మొగ్గు చూపినట్టు తెలుస్తోంది. దశాబ్దాల పాటు పార్టీలోనే ఉంటూ విశ్వాసపాత్రుడిగా పేరుతెచ్చుకున్న మహేష్‌కుమార్ గౌడ్ ప్రస్తుతం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కూడా ఉన్నారు. ఎస్సీల ప్రస్తావన వచ్చినప్పుడు.. ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్యే సంపత్.. ఇద్దరూ పోటీపడ్డారు. ఎస్టీలకు ఇవ్వాల్సి వస్తే ఏంటి అన్నప్పుడు బలరామ్‌నాయక్ పేరు ప్రధానంగా వినిపించింది. ఎస్సీలకివ్వాలా.. బీసీలకివ్వాలా.. అనే డైలమా కూడా కొనసాగింది. రాష్ట్రంలో బీసీ జనాభా ఎక్కువగా ఉండడం కూడా బీసీ నేత మహేష్ వైపు మొగ్గుచూపినట్టుంది అధిష్టానం. పీసీసీ చీఫ్‌తో పాటు.. నాలుగు క్యాబినెట్ పదవుల భర్తీ విషయంలో కూడా అధిష్టానం నుంచి క్లారిటీ వచ్చేసింది. తుది ప్రకటన రావడమే తరువాయి.

## హైడ్రాకు అసదుద్దీన్ సవాల్

మరి నాలా మీద కట్టిన జీహెచ్ఎంసీ కార్యాలయాన్ని కూడా కూల్చేస్తారా అంటూ అసదుద్దీన్ ప్రశ్నించారు. ఈ నేపథ్యంలోనే అసదుద్దీన్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.ఇంకా హైదరాబాద్‌లో చాలా చోట్ల ప్రభుత్వ కార్యాలయాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయని అసదుద్దీన్ ఓవైసీ పేర్కొన్నారు. గోల్కొండలో ఉన్న చెరువులో గోల్ఫ్ కోర్టు ఉందని.. ఆ గోల్ఫ్ కోర్టులో ఐపీఎస్, ఐఏఎస్ అధికారులు కూడా గోల్ఫ్ ఆడుతారని చెప్పారు. ఒకసారి అక్కడికి వెళ్లి చూడండి.. లేదంటే ఫోటోలు కావాలంటే తాను ఇస్తానని అన్నారు. ఎఫ్‌టీఎల్ సమస్యపై హైదరాబాద్ నగర మేయర్‌ను కలిసి చెప్పానని.. ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో చూస్తాననని అసదుద్దీన్ ఓవైసీ వివరించారు.

## మందుల సామెల్ ఆధ్వర్యంలో తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది

### ఆకుల బుచ్చిబాబు,తొడుసు లింగయ్య



నాగారం, నమస్తే హైదరాబాద్ :(ఆగస్టు 25) ఎమ్మెల్యే మందుల సామెల్ ఆధ్వర్యంలో తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, కాంగ్రెస్ పార్టీ నాగారం మండల అధ్యక్షులు తొడుసు లింగయ్య లు పత్రికా ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన నాగారం, మద్దిరాల, అడ్డగూడూరు మండలాలలో ప్రజా పాలన కొరకు ప్రభుత్వ భవనాలు ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ వినతి పత్రం అందజేసి ప్రభుత్వ భవనాలు ఏర్పాటు కు కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం ప్రభుత్వ భవనాల ఏర్పాటు ను విస్మరించి స్వలాభమే ధ్యేయంగా పనిచేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కన్నేబోయిన వెంకట బిక్షం , జాజుల వీరయ్య, నాతి వీరమల్లు, ఇంద్రసేనారెడ్డి, సోమయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అజ్మీర్ దర్గాను సందర్శించిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ ఖయ్యూం

ఘట్కేసర్ ఆగస్టు 25 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు సామాజిక కార్యకర్త మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూం రాజస్థాన్లోని అజ్మీర్ షరీఫ్ ఖాజా గరీబ్ ఎ నవాజ్ దర్గాను దర్శించుకోవడం జరిగింది. ఖాజా గరీబ్ ఎ నవాజ్ 26 వంశస్థులు సయ్యద్ ఆతిఫ్ కిబ్రీయ దగ్గర ఉండి దర్గాలో దర్శనం చేయించడం జరిగింది, అబ్దుల్ ఖయ్యూం పెద్ద కుమారుడు మహమ్మద్ అబ్దుల్ ఖలీల్ ఆయన వెంట ఉండి దర్గాను దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూం మాట్లాడుతూ ఘట్కేసర్ మున్సిపల్ ప్రజలు అందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని, కులమతాలకు అతీతంగా ఉండాలని భగవంతున్ని ప్రార్థించడం జరిగిందని చెప్పారు.



## మంత్రి రేసులో మందుల...! సీఎం నుండి పిలుపు ....?



(నమస్తే హైద్రాబాద్ తిరుమలగిరి) త్వరలో విస్తరించబోయే రాష్ట్ర మంత్రివర్గంలో తుంగతుర్తి నియోజకవర్గం నుండి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 52 వేల పైచిలుక ఓట్లతో అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ కు మంత్రివర్గంలో చోటు దక్కే అవకాశాలు మెండుగా ఉన్నట్లు విశ్వాసనీయ వర్గాల ద్వారా తెలిసింది. శనివారం నాడు తుంగతుర్తి నియోజకవర్గం లోని తిరుమలగిరి ,తుంగతుర్తి మద్దిరాల మోత్కూర్ తదితర మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మందుల సామెల్ కు సీఎంఓ ఆఫీస్ నుండి అత్యవసర మెసేజ్ రావడంతో తన కార్యక్రమాలను హుటా హుటిన పూర్తిచేసుకుని హైదరాబాద్ కు తరలి వెళ్లారు. గత కొంతకాలంగా ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కోరుతూ పలువురు ఎమ్మెల్యేల మందుల తో పాటు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం తదితరులు ముఖ్యమంత్రి కలిసి తమ అభిప్రాయాలు తెలపడం పాటు వినతి పత్రాన్ని కూడా అందించారు, కాగా ఆనాటి నుండి నేటి వరకు తమ నాయకుడు నియోజకవర్గం మందుల సామెల్ కు త్వరలో విస్తరించబోయే మంత్రివర్గంలో స్థానం దక్కే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతుంది. మాదిగ సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో తప్పకుండా అవకాశం కల్పించాలని గతంలో పలుమార్లు ముఖ్యమంత్రి తో పాటు కాంగ్రెస్ పార్టీ అధినాయకులు సోనియా రాహుల్ గాంధీ కూడా విన్న వించినట్లు తెలుస్తోంది కాగా ఇటీవల కాలంలో అసెంబ్లీ సమావేశాలతో పాటు విదేశాల పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామేలు ప్రశంసించడం తో ముఖ్యమంత్రి అభిమానాన్ని చురగొన్న వ్యక్తిగా సామేలుకు మంత్రి పదవి దక్కి అవకాశాలు మెండుగా ఉన్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని ఈ ప్రాంత ప్రజల అభిమానాన్ని చురగొన్న ఎమ్మెల్యే ఇటీవల కాలంలో నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి పార్టీ కార్యకర్తలతో పాటు ప్రజల అభిమానాన్ని పొందారు, అందరితో కలుపుగోలుగా ఉండే ఎమ్మెల్యే కు మంత్రి పదవిని ఇవ్వాలని ఈ ప్రాంత కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరుతున్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తుంగతుర్తి నుండి మాజీ మంత్రి సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాం రెడ్డి దామోదర్ రెడ్డి మూడు పర్యాయాలు మంత్రి పదవిని చేపట్టారు ఈసారి కూడా సామేలుకు మంత్రి పదవి ఇస్తే తుంగతుర్తి నియోజకవర్గంతో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా కూడా అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని పలువురు కార్యకర్తలు తెలిపారు

## అలరించిన కూచిపూడి, భరతనాట్య నృత్య ప్రదర్శనలు

నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం మాదాపూర్లోని శిల్పారామంలో నిర్వహించిన పలు ప్రదర్శనలు సందర్శకులను ఎంతగానో అలరించాయి. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన కళాకారుల కూచిపూడి, భరతనాట్య నృత్య రీతులు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. ప్రదర్శనల్లో మంచిర్యాల శ్రీ శార్వాణి కూచిపూడి నృత్యాలయం నాట్య గురువు డాక్టర్ భార్గవి ప్రేమ్ శిష్య బృందం వినాయక కౌతం, స్వాగతం కృష్ణ, జతిస్వరం, కృష్ణ శబ్దం, దశావతార శబ్దం, స్వరజతి, కృష్ణ జనన శబ్దం, మంగళం అంశాలను కూచిపూడి నృత్యరూపకంలో ప్రదర్శించగా, రాశి సచిదానందా శిష్య బృందం మల్లరి, గణేశా వందన, గురులేఖ కృతి, శ్యామలే మీనాక్షి, ఆర్ధనారీశ్వర స్తోత్రం, తిల్లాన అంశాలను భరతనాట్య నృత్యరూపకంలో ప్రదర్శించి ఆకట్టుకున్నారు.



## సేవా రత్న అవార్డు అందుకున్న బొమ్మ ఆంజనేయులు




నమస్తే హైదరాబాద్( శేరిలింగంపల్లి న్యూస్).ప్రజల్లో మమేకమవుతూ సామాజిక సేవలను గుర్తించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న రిటైర్డ్ ఆర్మీ,సామాజిక కార్యకర్త బొమ్మ ఆంజనేయులు సేవా రత్న అవార్డు అందుకున్నారు. భారత రత్న మదర్ థెరెసా 114 వ జయంతిని పురస్కరించుకుని మదర్ ఫౌండేషన్ చైర్మన్ అంకేపల్లి మల్లికార్జున్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్మీ ,సామాజిక కార్యకర్త బొమ్మ ఆంజనేయులుకు సేవా రత్న అవార్డును ప్రధానం చేశారు. రవీంద్ర భారతిలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా తెలంగాణ లెజిస్లేటివ్ కౌన్సిల్ డిప్యూటి చైర్మన్ బండ ప్రకాష్,బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు,సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ, ప్రముఖ న్యాయవాది యెర్ర లచ్చన్న,క్యూర్ వెల్ క్లినిక్ డా.టి.ఆనంద మూర్తి,కంజర్ల ఈశ్వర్ చారీ లు హాజరై సేవరత్న అవార్డును బొమ్మ ఆంజనేయులుకు అవార్డును ప్రదానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదర్ ఫౌండేషన్ ద్వారా మల్లికార్జున్ రావు సేవా రత్న అవార్డులు ప్రదానం చేయడం అభినందనీయమని అన్నారు. సేవా రంగంలో ఉన్న డాక్టర్లను,సేవా రంగంలో ఉన్న వారిని గుర్తించి అవార్డులు ప్రదానం చేయడం గొప్ప విషయమని అన్నారు. ఇలాంటి సేవలు మరిన్నిచేయాలనీ అవార్డులు అందుకున్న వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# నడిగడ్డ తండాలో ఘనంగా తీజ్ పండుగ వేడుకలు...

## పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ గిరిజనుల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. మియాపూర్ డివిజన్ నడిగడ్డ తాండ గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తీజ్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. పెద్ద ఎత్తున మహిళలు,యువతులు, యువకులు, అందరూ కలిసి గిరిజనులు సాంప్రదాయ వేషాధారణలో ప్రత్యేక పూజలు చేసి ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ బంజార సభ్యులందరికీ తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తు తరాలకు తమ తీజ్ పండుగ ప్రాముఖ్యతను తెలపడానికే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. పండుగ ముఖ్య ఉద్దేశ్యం తరతరాల నుండి వస్తున్న బంజారా సంస్కృతి సాంప్రదాయాలను రక్షించడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గిరిజనులు ఉపవాసం ఉండి ఎంతో భక్తిశ్రద్ధలతో గోధుమనారుని పెంచి 9 వ రోజు సేవలాల్ మహరాజ్ కి మేరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం చెరువులో నిమజ్జనం చేయడాం ఆనవాయితీగా వస్తుందని అన్నారు.మేరమ్మ తల్లి సేవాలాల్ మహరాజ్ ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో ప్రజలు సంతోషంగా ఉండాలని వెడుకున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ ముదిరాజు, గంగాధర్ మరియు నడిగడ్డ తండా వాసులు స్వామి నాయక్, లకపతి నాయక్, తిరుపతి నాయక్, శంకర్ నాయక్, రత్నాకర్, అబ్రహం, సుధాకర్, జీత్తు నాయక్, మధు నాయక్, సీతారాం నాయక్,హనుమంతు నాయక్,గోపి నాయక్, తుకారాం నాయక్ దశరత్ నాయక్, హరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శిల్పకళా వేదికలో హ్యాండ్ టూ హ్యాండ్ చేనేత వస్త్ర ప్రదర్శన





నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : చేనేతకారులను మరింత ప్రోత్సహించాలని మిస్ యూనివర్స్ ఆంధ్రప్రదేశ్ చందనా జయరాం అన్నారు. సోమవారం మాదాపూర్లోని శిల్పకళా వేదికలో ఏర్పాటు హ్యాండ్ టూ హ్యాండ్ చేనేత వస్త్ర ప్రదర్శనను ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతీయ పట్టు, హ్యాండ్లూమ్ వస్త్రాలకు ఎంతో ప్రత్యేర ఉందని, చేనేతూరులను మరింతగా ప్రోత్సహించాలన్నారు. నేటితరం యువత చేనేత ఉత్పత్తులను ఎంతగానో ఉధరిస్తున్నారన్నారు. అనంతరం ప్రదర్శనలో ఉంచిన వస్త్రాలను తిలకిస్తు, వాటి ప్రత్యేకతలను అడిగి తెలుసుకన్నారు. ప్రదర్శన ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగుతుందని, ఇందులో 14 రాష్ట్రాల నుంచి విచ్చేసిన చేనేతకారులు, హస్తకళా ఉత్పత్తులను అందుబాటులో ఉంచినట్లు నిర్వహాశలు జయేష్ గుప్తా అన్నారు.

# 176వ అంబేద్కర్ నిత్య పూలమాల కార్యక్రమం




ఘట్కేసర్ ఆగస్టు 25 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో 176వవారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది. ముఖ్య అతిథిగా చందుపట్ల ధర్మారెడ్డి (డైరెక్టర్, రైతు సహకార సంఘం, ఘట్కేసర్ మండలం) విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ కొలంబియా యూనివర్సిటీ లో చదివిన అందరిలో విద్యార్థుల్లో డా. బాబాసాహెబ్ అంబెద్కర్ అగ్రగణ్యుడు అని యూనివర్సిటీ ప్రకటించింది అని తెలియజేసారు, అందుకు చిహ్నంగా అంబెద్కర్ విగ్రహం కొలంబియా యూనివర్సిటీ లో పెట్టడం జరిగింది అని అన్నారు. చదువుకోవాలని కోరిక ఉన్న ప్రతిఒక్కరికి మనం కూడా తోడ్పడి, చదువు చెప్పించి జ్ఞాన వంతులుగా తాయారు చేసి, జ్ఞాన వంతమైన సమాజం కోసం పాటుపడాలని చెప్పారు. అందరూ కూడా అంబెద్కర్ ఆలోచన విధానాన్ని అనుసరించాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేకల దాస్ (ఆధ్యక్షులు, అంబేద్కర్ యువజన సంఘం), కట్కూరి నర్సింగరావు (ఆద్యక్షులు, గంగపుత్ర సంఘం), మీసాల రాజేష్ కుమార్ (అద్యక్షులు, ఎస్సై సెల్, పోచారం మున్సిపాలిటీ, బీఆర్ఎస్), గంగారాం అంజయ్య, కొలకలూరి నవీన్ కుమార్, చిలుగూరి ఆనంద్, సి.ఉపేందర్, ఈ.విష్ణు, డి.భరత్, జి.సచిన్, జి.ప్రవీణ్, జె.అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలు ఏకమై హక్కుల సాధనకై పోరాడాలి . కాజీపేటలో బీసీ నాయకులు




నమస్తే హైదరాబాద్ హనుమకొండ ప్రతినిధి కాజీపేట ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ నందు బీసీ ఇంటలెక్చువల్ ఫోరం వరంగల్ కన్వీనర్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ ఆధ్వర్యంలో , అధ్యక్షత ఆదివారం రోజున బీసీల సమర శంఖారావం కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీపీ మండల్ మనవడు సూరజ్ మండల్ యాదవ్, శాసనమండలి డిప్యూటి చైర్మన్ బండ ప్రకాశ్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మాజీ స్పీకర్,ఎమ్మెల్సీ మధుసూదనాచారి, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, డా. వినయ్ కుమార్ హాజరై మాట్లాడారు.
బీసీలు ఏకమై హక్కుల సాధనకై పోరాడాలని బీపీ మండల్ మనవడు, ప్రొఫెసర్ సూరజ్ మండల్ యాదవ్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, చివరకు ఈడబ్ల్యూఎస్ వారికి సైతం జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. కానీ బీసీ జనాభా లెక్కించరని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాట్లాడవని అన్నారు. కాంగ్రెస్ బీసీ కులగణన అనడం సంతోషమని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ సైతం బీసీ కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. కానీ గత పదేండ్లలో యూనివర్సిటీలను నిర్వీర్యం చేసిందని అన్నారు. స్కాలర్షిప్‌లను రద్దు చేసిందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను కార్పొరేట్ పరం చేస్తున్నాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ హయాంలో నీట్, అగ్నివీర్, ఈడబ్ల్యూఎస్ వంటి ఎన్నో కోట్ల కుటుంబాలను ప్రభావితం చేశాయని, వాటిపై పోరాటం చేయాలని కోరారు. బీసీల జనగణన చేపట్టాలి, బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఆప్ కీ బార్ బీసీ సర్కార్ సకారం కోసం బీసీలందరం కొట్లాడుదామని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. బీసీలు రాజ్యాధికారం కోసం కొట్లాడాలని కోరారు. నాకు బీసీలే ముఖ్యమని అన్నారు. బీసీల కులగణనకు కాంగ్రెస్ కట్టుబడి ఉంటుందని, రాహుల్ గాంధీ మాటిచ్చారని తెలిపారు. ఓరుగల్లు నుంచి బీసీ ఉద్యమం ఉధృతం కావాలని కోరారు. బీసీల చైతన్యమై రాజకీయంగా ఎదగాలని , చట్టసభల్లో బీసీలు భాగస్వామ్యం పెరగాలని ఆ వైపుగా మనమందరం కలిసి పోరాడదామని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో
మాజీ జెడ్పి చైర్మన్ సమ్మన్న, రాజయ్య యాదవ్, సతీష్,తాడిశెట్టి క్రాంతి కుమార్, ప్రొఫెసర్ భాస్కర్ ప్రొఫెసర్ విజయబాబు, దారం జనార్ధన్ ప్రొఫెసర్, కృష్ణ బెనర్జీ వేణుమాధవ్ గౌడ్,పులి రజనీకాంత్ ముదిరాజ్, నరెడ్ల శ్రీధర్, రఘు, గుర్రపు రవీందర్ గౌడ్ గొల్లపల్లి వీరస్వామి, గోలి సుధాకర్ మున్నూరు కాపు, బుద్ధ వెంకన్న, దవ్వ కనకరాజు,మాచర్ల శరత్ చంద్ర, పొలపెల్లి రామ్మూర్తి, నలబాల రవికుమార్, సగర కొండి కృష్ణ గౌడ్, నలుబోలా అమర్, తాడిచెట్టి కార్తీక్, ప్రవీణ్, రఘు, వివిధ కులసంఘాల నాయకులు, మేధావులు, విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి ప్రతిభ పాఠశాల యందు కృష్ణాష్టమి వేడుకలు



నమస్తే హైదరాబాద్ హనుమకొండ ప్రతినిధి హన్మకొండ జిల్లా కాజీపేట డీజిల్ కాలనీ పాఠశాల యందు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు శ్రీకృష్ణ జన్మాష్టమి హిందూ మతం యొక్క ప్రత్యేకమైన పండుగ ఇది శ్రీకృష్ణుని యొక్క పుట్టినరోజుగా జరుపుకుంటారు భారత దేశంలోని వివిధ ప్రాంతాలలో ఈ పండుగను ఎంతో వైభవంగా జరుపుకుంటారు ఈ సందర్భంగా కృష్ణవేణి పాఠశాల యాజమాన్యం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా పాఠశాల యందు నిర్వహించి విద్యార్థినీ విద్యార్థులు చిన్ని కృష్ణుడిలా గోపికలల వేషధారణ చేయించి శ్రీకృష్ణుని అవతార ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు ఉట్టిని కట్టి విద్యార్థులతో ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు విద్యతోపాటుగా ప్రతి ఒక్క పండుగ ప్రాసిస్త్యాన్ని పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు తెలియజేయడాని తల్లిదండ్రులు హర్షించారు ఈ కార్యక్రమంలో %ూా ాా% వట్నాల సురేందర్ ప్రిన్సిపల్ శిరీష ,విజయ్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# గెలువలాంబ అమ్మవారి బ్రహ్మోత్సవాలలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ.



నమస్తే హైదరాబాద్ : అచ్చంపేట నియోజక వర్గంలో ని వంగూరు మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ శ్రీ శ్రీ గెల్వ లాంభ అమ్మ వారి బోనాల జాతర ఉత్సవాలలో నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ గారు, జిల్లా పిఆర్ఓ మిర్యాల రాజయ్య, వెల్దండ మండల ఆర్య సంఘం అధ్యక్షులు ఆంజనేయులు లు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వంగూ రు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మేడిశెట్టి సురేష్ గారు ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించి అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు

# రిజిస్ట్రేషన్ శాఖలో త్రిముఖ వ్యూహం

నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్, ఆగస్టు25 : రిజిస్ట్రేషన్ శాఖలో త్రిముఖ వ్యూహాన్ని రూపొందించాలని రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ ఉద్యోగులతో ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో ఆదివారం ప్రత్యేక ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాబోయే రెండేండ్లలో ప్రభుత్వ భవనాల్లో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు సేవలు అందిస్తాయని తెలిపారు.

# ఘనంగా ఇందిరానగర్ అమ్మవారి బోనాలు...

బోనం ఎత్తుకున్న కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్.....



**నమస్తే హైదరాబాద్ :** ఆ పట్టణ 23వ వార్డు ఇందిరానగర్ లో శ్రావణమాసం చివరి ఆదివారం సందర్భంగా శ్రీ పోచమ్మ తల్లి మారెమ్మ తల్లి ఎల్లమ్మ తల్లి గ్రామదేవతలకు స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాలు ఊరేగింపుతో అమ్మవార్లకు బోనం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మాట్లాడుతూ శ్రావణమాసంలో గ్రామ దేవతలకు కొలుచుకునే విధంగా అమ్మవారులకు బోనం నైవేద్యం సమర్పించి గ్రామ పట్టణ ప్రజలను సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండేవిధంగా చూడాలని అమ్మవార్లను దీవెనలు ప్రజలకు ఉండాలని కోరుకోవడం జరిగింది వాన కాలంలో కురిసే వర్షాలకు ప్రజలకు ఆవులకు గేదెలకు మేకలకు క్రిమి కీటకాలు సంచరించి అంటూ వ్యాధులు రాకుండా పురాతన కాలం నుండి కూడా గ్రామ దేవతలకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బోనాలు సమర్పించి అమ్మవార్లను ప్రత్యేక పూజలు నిర్వహించడం సాంప్రదాయపదంగా వస్తుంది భావితరాలు కూడా మన సాంప్రదాయ సంస్కృత పద్ధతులను తెలియజేసే విధంగా ఉంటుందని అన్నారులిఈకార్యక్రమంలో బర్రె మహేందర్ గాయపాక స్వామి గంగారం రమేష్ గాయపాక వెంకటేష్ బర్రె ప్రభాకర్ ప్రవీణ్ నరేష్ సాయి దాసరి మధు నోముల మల్లేష్ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

# నేలపట్ల గ్రామంలో ఘనంగా ముత్యాలమ్మ బోనాలు



**నమస్తే హైదరాబాద్ :** మండలంలోని నేలపట్ల గ్రామంలో మహిళలలు బోనం ఎత్తుకొని ఆంజనేయ స్వామి దేవాలయం చుట్టూ , బొడ్రాయి చుట్టూ తిరిగి డప్పు చప్పులతో ముత్యాలమ్మ అమ్మవారికి నైవేద్యం సమర్పించి ఘనంగా బోనాల పండుగ నిర్వహించి అమ్మవారు చల్లగా చూడాలని సుఖ సంతోషాలతో జీవించాలని గ్రామ ప్రజలు అమ్మవారిని మొక్కుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరలు ఆర్డర్ ఉన్నట్టా!..లేనట్టా!.



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణా రాష్ట్రంలో బతుకమ్మ చీరల ఆర్డర్ కోసం ఎదురుచూస్తున్నారు చేనేత కార్మికులు. ఎందుకంటే బతుకమ్మ పండుగకు ఇంకా గడువు 50 రోజులు మాత్రమే ఉంది. సిరిసిల్ల పట్టణంలో వస్త్ర పరిశ్రమ పూర్తిగా సంక్షోభంలో చిక్కుకుందా అంటే అవునన్నట్టే సంకేతాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఎనమిది నెలలు అయిన బతుకమ్మ చీరల ఆర్డర్ విషయం లో క్లారిటీ లేదు. అయితే కార్మికులు ఉపాధి కోల్పోయి కష్టాల్లో వేల కుటుంబాలు కూరుకుపోయాయి. ఏ మాత్రం పని లభించకపోవడంతో.. పని లేక ఖాళీ ఉంటున్నారు నేతన్నలు.రాజన్న సిరిసిల్ల తో ఇతర కార్మిక ప్రాంతాల్లో గత ప్రభుత్వం బతుకమ్మ చీరెలు తయారీకి అవకాశం కల్పించింది. ప్రతి సంవత్సరం మార్చి మే నెలలో 350 కోట్ల పైగా ఆర్డర్స్ ఇచ్చేవారు. బతుకమ్మ పండుగ ముందు కోటి చీరెలు ఆడపడుచులకు పంపిణీ చేసేవారు. దీంతో ఆరు నెలల పాటు చీరలను తయారు చేసేవారు. అయితే.. %ఎతీం% ప్రభుత్వం.. గత బతుకమ్మ పండుగకు తయారు చేసిన బిల్లులు మంజూరు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం 100 కోట్ల నిధులను విడుదల చేసింది. పాత బకాయిలు పెండింగ్ ఉండటం తో ఈ పథకం గురించి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదు. గత ప్రభుత్వం విధానాల కారణంగా నేతన్నలు ఇబ్బంది పడుతున్నారని కాంగ్రెస్ నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. ఆర్డర్స్ కోసం కార్మికులకు ఎదురు చూపులు తప్పడం లేదు.ప్రభుత్వం నుండి ఆర్డర్ ఎప్పుడు వస్తుందా గంపెడాశతో నేత కార్మికులు ఉన్నారు.గత ప్రభుత్వం బతుకమ్మ చీరెలు బకాయిలు 274 కోట్లు పెండింగ్ పెట్టడంతో వస్త్రపరిశ్రమ పూర్తిగా కుంటుపడిందని చెప్పవచ్చు. ఆటు గత ప్రభుత్వం బిల్లులు పెండింగ్ పెట్టడంతో కొత్త ప్రభుత్వం ఏర్పడి నుండి 100 కోట్ల రూపాయలు మేమే చెల్లించామని ఇంకా 174 కోట్ల రూపాయలు చెల్లిస్తామని రెండు పార్టీలు ఎవరికివారే చెప్పుకుంటున్నారు. నేత కార్మికులకు ఉపాధి చూపడంలేదు.. కానీ రెండు పార్టీలు కలసి నేత కార్మికులపై పొలిటికల్ వాయిస్ పెంచారు. ఎందుకోసం బతుకమ్మ చీరల ఆర్డర్స్ ఇవ్వలేదని %ఎతీం% ప్రశ్నిస్తుంది. నేతన్నల ఆత్మహత్య లకు కారణం కాంగ్రెస్ ప్రభుత్వమని విమర్శలు చేస్తుంది. ఈ రెండు పార్టీ లు బతుకమ్మ చీరల ఆర్డర్ పై ఆరోపణలు చేసుకుంటున్నాయి.బతుకమ్మ పండగ ఇంకా 50 రోజుల గడువు ఉండడంతో బతుకమ్మ చీరెలు ఆర్డర్ వచ్చే పరిస్థితి లేదని ఒకవేళ వచ్చినా కోటి చీరెలు ఉత్పత్తి కష్టమేనని నేత కార్మికులు అంటున్నారు. చీరెలు ఆర్డర్ ఇవ్వకపోయినా ప్రభుత్వం నుండి వేరే ఆర్డర్ ఏదైనా ఇచ్చి నేత కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఎన్నడూ లేని విధంగా ఇప్పుడు కార్మికులు మళ్ళీ పనుల కోసం ఎదురు చూస్తున్నారు. సిరిసిల్ల నేతన్నలు వలసలు వెళ్తున్నారు. కూలిలగా మారుతున్నారు. పనులు లేకపోవడం తో పవర్ లుమ్స్ ఇప్పటికే అమ్ముకున్నారు గతంలోలా బతుకమ్మ చీరల ఆర్డర్స్ ఇవ్వాలని నేత కార్మికులు కోరుతున్నారు. ఆరు నెలల నుంచి పని ఉండటం లేదని చెబుతున్నారు. తమను ఆదుకోవాలని కోరుతున్నారు.. బతుకమ్మ చీరలు తయారీలో ఇంకా క్లారిటీ లేదని నేతన్నలు చెబుతున్నారు. తమకు ఏదయినా ఉపాధి కల్పించే బాధ్యత ప్రభుత్వం పై ఉందని అంటున్నారు.

# యూ పి ఎస్ అంటేనే యూస్ లెస్ పెన్షన్ స్కీం

**కొనుగోలు పెన్షన్ పథకం మాకొద్దు**


**రాష్ట్ర ఉపాధ్యక్షుడు మ్యాన పవన్ కుమార్**

కేంద్ర ప్రభుత్వం శనివారం రోజున జరిగిన కేబినెట్ సమావేశంలో భాగస్వామ్య పెన్షన్ పథకం (సీపీఎస్) స్థానంలో కొత్తగా యూనిఫైడ్ పెన్షన్ పథకం (యూపీఎస్) అమలు చేయాలని నిర్ణయం తీసుకోవడాన్ని పూర్తిగా వ్యతిరేస్తున్నామని వెంటనే పాత పెన్షన్ పునరుద్ధరణ చెయ్యాలని తెలంగాణ రాష్ట్ర కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మ్యాన పవన్ కుమార్ ఆదివారం జగిత్యాల లో పత్రిక ప్రకటన విడుదల చేసారు

ఈ సందర్భంగా మాట్లాడుతూ


25 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన ఉద్యోగులకు 50% పెన్షన్ గ్యారంటీ చేస్తున్నట్లు, సర్వీసులో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు 60% ఫ్యామిలీ పెన్షన్ ఇస్తామని ప్రకటించినప్పటికీ చందాతో కూడిన పెన్షన్ పథకాన్ని రద్దు చేసే విషయాన్ని ప్రస్తావించకపోవటం ద్వారా ఉద్యోగి దాచుకున్న డబ్బుల నుండే పెన్షన్ ఇవ్వడం అంటే ఉద్యోగి తనకు హక్కుగా రావాల్సిన పెన్షన్ ను డబ్బులతో కొనుకోలు చేసినట్లు అవుతుందని వెంటనే ఏలాంటి చందా చెల్లించకుండానే 1970 సెంట్రల్ సివిల్ సర్వీసెస్ రూల్స్ ప్రకారం ప్రభుత్వ ఉద్యోగికి 50% పెన్షన్ ఇచ్చే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలి యూ పి ఎస్ అంటే ఏకీకృత పెన్షన్ స్కీం కాదని యూస్ లెస్ పెన్షన్ స్కీం అని భావిస్తున్నమన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గంగాధరి మహేష్ ,సర్వ సతీశ్,గొల్లపల్లి మహేష్ గౌడ్, బోగ శ్రీనివాస్, జనార్దన్,వీరబత్తిని శ్రీనివాస్, బండారి సతీశ్, మాచర్ల మహేష్,సిర్రశ్రీనివాస్,విజయ్,రాజేశం,శంకర్,రవి,రాము తదితరులు పాల్గొన్నారు

# గ్యాప్ లేకుండా దంచుడు.



**నమస్తే హైదరాబాద్ :** దేశమంతా వరుణుడి గర్జన కొనసాగుతోంది. మధ్యప్రదేశ్, తమిళనాడు, బెంగాల్‌తో పాటు పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. మధ్యప్రదేశ్ లోని ఉజ్జయినిలో ఆలయాల లోకి వరద నీరు చేరింది. చత్తీస్‌గడ్‌లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఇటు తెలుగు రాష్ట్రాల్లో గ్యాప్ లేకుండా వరుణుడు కుమ్మరిస్తున్నాడు.దేశవ్యాప్తంగా భారీవర్షాలు కురుస్తున్నాయి. తమిళనాడు– కర్నాటక సరిహద్దులో వర్షాల కారణంగా నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. తమిళనాడు లోని దిండిగల్‌లో ఉన్న వరదమానది డ్యాం పూర్తిగా నిండిపోయింది. దీంతో డ్యాం లోని అన్ని గేట్లను ఎత్తడంతో అద్భుతమైన జల దృశ్యం కనువిందు చేస్తోంది. భారీ వర్షాల కారణంగా పళని జిల్లాల్లో హైఅలర్ట్ ప్రకటించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా లోని చాలా డ్యాంలు కూడా పూర్తిగా నిండిపోయాయి. డ్యాంలు నిండడంతో ఆ ప్రాంతం లోని రైతులంతా చాలా ఆనందంగా ఉన్నారు.మరోవైపు పశ్చిమ బెంగాల్‌లో కూడా భారీవర్షాలు కురుస్తున్నాయి. కోల్‌కతాలో ఎటు చూసినా వరదనీరే కన్పిస్తోంది. సబ్‌వేల లోకి కూడా వర్షం నీరు చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బంగళాఖాతంలో అల్పపీడనం కారణంగా బెంగాల్ లోని చాలా జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. మధ్యప్రదేశ్‌లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఉజ్జయినిలో భారీ వర్షాల కారణంగా జనజీవితం స్తంభించింది. ఉజ్జయినిలో పలు కాలనీలు నీట మునిగాయి. ఆలయాల లోకి వరదనీరు ప్రవేశించడంతో అధికారులు హైఅలర్ట్ ప్రకటించారు. రామ్ ఘాట్ పూర్తిగా నీట మునిగింది. దీంతో భక్తులకు దర్శనాలు నిలిపివేశారు. షిప్రా నది ప్రమాదస్థాయిని దాటి ప్రవహిస్తోంది. దీంతో ఉజ్జయిని లోని లోతట్టు ప్రాంతల లోకి వరదనీరు ప్రవేశించింది. వందలాదిమంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. చత్తీస్‌గడ్‌లో భారీ వర్షాల కారణంగా గోదావరి నదికి వరద పోటెత్తింది.తెలంగాణలో భారీ వర్షాలు.. హై అలర్ట్! అటు తెలంగాణ వ్యాప్తంగా వరుణుడు తన ప్రతాపం చూపిస్తునే ఉన్నాడు.గత కొన్ని రోజులుగా ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. తెలంగాణలోని అన్ని జిల్లాల్లో జోరుగా వానలు పడుతున్నాయి. తాజాగా.. రాష్ట్రానికి మరోసారి రెయిన్ అలర్ట్ జారీ చేసింది హైదరాబాద్ వాతావరణ శాఖ. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. దీంతో 18 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఉత్తర పశ్చిమ బెంగాల్, ఈశాన్య జార?ండ్ ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడిందని తెలిపింది.సగటు సముద్ర మట్టమునకు పైన 7.6 కి.మీ.ల వరకు ఆవర్తనం విస్తరించినట్లు తెలిపింది. దీంతో తెలంగాణ లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. అటు ఆదిలాబాద్, కొమరం భీం, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, వికారాబాద్ జిల్లాలకు వర్ష సూచన జారీ చేసింది వాతావరణ శాఖ. ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుండి 40 కి. మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. ఇటు హైదరాబాద్ మహానగరంలో ఆకాశం మేఘావృతమై పలు ప్రాంతాలలో మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

# హైడ్రా పేరుతో జనాన్ని భయపెడుతున్నారు



**నమస్తే హైదరాబాద్ :** బాలసముద్రం, ఆగస్టు 25: రాష్ట్ర మంత్రుల్లో సమన్వయ లోపం కనిపిస్తోందని సీపీఐ ఎమ్మెల్యే, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. మంత్రుల మాటలకు చేతలకు పొంతన ఉండడం లేదని చెప్పారు. ఒకరు చెప్పినదానికి మరొకరు చెప్పేదానికి సంబంధమే ఉండడం లేదన్నారు. ఆదివారం హనుమకొండలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సామాన్యులు, పేదలు ఇళ్లు నిర్మించుకుంటే కూల్చి వేస్తామంటూ హైడ్రా పేరుతో జనాలను భయపెడుతున్నారన్నారు.హైడ్రా నుంచి సామాన్యులకు విముక్తి కల్పించాలని కోరారు. హైదరాబాద్‌లో సినీ నటుడు నాగార్జున ఎఫ్టీఎల్ పరిధిలో నిర్మించిన ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేయడం సరైందేనన్నారు. స్వార్థ రాజకీయాల కోసం పార్టీలు మారే ఎమ్మెల్యేలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలన్నారు. ఆ మేరకు నూతన చట్టాలను రూపొందించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీతో సఖ్యతగా ఉంటూనే సమస్యలపై పోరాటం చేస్తామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే సెప్టెంబరు 17న తెలంగాణ సాయుధ పోరాట ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలన్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..